# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 144 పేజీలు - 6 శుక్రవారం 18 ఏప్రిల్ 2025


## కశ్మీర్‌ను మరిచిపోం'.. పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఏప్రిల్ 17:** కశ్మీర్‌ను తాము మరిచిపోలేమని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ అన్నారు. తమ ప్రధాన రక్తం నాళమని పేర్కొన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలను భారత్ తప్పుబట్టింది. జమ్ముకశ్మీర్ భారత అంతర్భాగమని మరోసారి స్పష్టం చేసింది. పీవోకేను పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆరోపించింది. ఆక్రమిత భూభాగాలను భారత్‌కు అప్పగించాలని పేర్కొంది.





- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీ-లో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇం-టె-ంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు- ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు

వివరాలు 2లో

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై
# కొనసాగిన విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
- పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం




**తొలి అక్షరం/న్యూఢిల్లీ: ఏప్రిల్ 17:** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనా యి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాది స్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాస నాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,

వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

- 21,22 తేదీల్లో ఖరారైనట్లు వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు

వివరాలు 2లో

## మోడీ పర్యటన.. ఏర్పాట్లలో ప్రభుత్వం

- మే 2న పనుల పునఃప్రారంభానికి రానున్న ప్రధాని



**తొలి అక్షరం/అమరావతి, ఏప్రిల్ 17:** రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించ నున్నారు. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీ-ని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు- చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రముఖులు, ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని వెల్లడించారు.




## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు

వివరాలు 2లో

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్దం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు.

వివరాలు 2లో



## గాంధీలది త్యాగాల కుటుంబం

- వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం
- మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా

వివరాలు 2లో

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

- పుప్పాలగూడ భూముల్లో ఐటి టవర్స్ నిర్మిస్తాం
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,17:** హైదరాబాద్ నగరంలోని పుప్పాలగూడలో ఎంపిలు, ఎమ్మెల్యే, ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకుంటామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉమ్మడి ఎపిలో నాటి సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరికి భూమి కేటాయించారు. అయితే ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఇటీవల సుప్రీం తీర్పును ఇచ్చింది ఈ క్రమంలో ఈ భూమితో పాటుపరిసరాల్లో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు- చేయనున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. పుప్పాలగూడ భూముల్లో ఐటీ హబ్ ఏర్పాటుపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు సమీక్ష నిర్వహించారు.

వివరాలు 2లో

## కంచె గచ్చిబౌలి భూములను కాపాడాం

- బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు

వివరాలు 2లో

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్‌లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ-లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

## తెలంగాణ గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేలకు కేటాయించిన భూములు స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్‌లు, రెవెన్యూ, స్పెషల్ పోలీస్ సొసైటీలకు కేటాయించిన ఈ భూమిలో ఐటీ- హబ్‌ను ఏర్పాటు- చేస్తామన్నారు. సొసైటీలకు 200 ఎకరాల భూ కేటాయింపులను సుప్రీం రద్దు చేసింది. పక్కనే ఉన్న మరో 250 ఎకరాల టీ-జీఐఐసీ భూములు కలిపి ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ ఐటీ నాలెడ్జ్ హబ్‌తో 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## కంచె గచ్చిబౌలి భూములను కాపాడాం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో తమ తయారీ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

కమిటీల ఏర్పాట్లు-,లక్షల సంఖ్యలో అభ్యర్థ నలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామా లకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తుల ను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షం గా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్‌జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణిం చకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీనోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరిం చింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణా త్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీం కోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

# కెటిఆర్‌కు మతి భ్రమించింది

- అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు
- నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొందపెట్టారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చిన సిగ్గు రాలేదన్నారు.




## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్17:** సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

## సొరంగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

- మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు



**తొలి అక్షరం/అచ్చంపేట,ఏప్రిల్17:** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకీ పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టును ఢీ కొట్టిన కారు



**తొలి అక్షరం/మంథని ఏప్రిల్ 17:** పెద్దపల్లి జిల్లా మంథని మండ లం చిన్న ఓదాల గ్రామానికి చెందిన మోతుకు వరుణ్ కారుతో బయలుదేరి మంథని కి వస్తుండగా రచ్చ పల్లి స్మశాన వాటిక వద్ద చెట్టును ఢీకొట్టిన సంఘటనలో కారు పూర్తిగా ధ్వంసం అయింది. బాధితునికి తీవ్ర గాయాలతో పాటు,ఒక కాలు విరిగినట్లు సమాచారం.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

# రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**తొలి అక్షరం/మంథని:ఏప్రిల్ 17:** మంథని పట్టణంలో శనివారం రోజున ఎంసిపిఎఫ్ కమిటీ నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్లు,క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం మంథని బ్రిడ్జి ఇండియన్ ఆయిల్ బంక్ నుండి ప్రారంభమై,అంబేద్కర్ చౌక్ మీదుగా బస్ డిపో వరకు కొనసాగుతుందని ఎంసిపిఎఫ్ ప్రెసిడెంట్ ఐతు దేవిడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు..

# వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు



**తొలి అక్షరం/గీసుకొండ:** పరకాల మండలానికి చెందిన నాగన బోయిన వినోద ఓదెలు యాదవ్ కుమారుడు మహేష్ వివాహం కావ్యతో అంగరంగ వైభవంగా జరిగింది. చంద్రయ్య పల్లె లో నిర్వహించిన రిసెప్షన్‌కు పలువురు ప్రముఖులు హాజర య్యారు. వధూవరులను ఆశీర్వదించడానికి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, అధికార ప్రతినిధి చాట కొమురు రెడ్డి, గీసుకొండ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ఉగ్గే సాంబయ్య, మాజీ సర్పంచ్ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్ హాజరయ్యారు. అలాగే మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసం రమేష్, కొమ్ము శ్రీకాంత్, దాసి గోదసి, గ్రామ అధ్యక్షులు నాగారం రవీందర్, మందాటి మాధవ్,నాగారంశివలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# "పోషణ పక్షం" చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం...

**తొలి అక్షరం/తాండూర్:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల : మాదారం: ప్రతి గర్భిణీ స్త్రీ, బాలింతలు తప్పకుండా అంగన్వాడి అందించే పోషకాహారాన్ని తినాలి అని తాండూరు మండల తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ 3 లో "పోషణ పక్షం"కి సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించరూ. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తగు సూచనలు తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని క్రమం తప్పకుండా తినాలని తెలియజేశారు. మన దేశంలో పోషకాహార లోపం వల్ల రక్తహీనతతో అదే విధంగా అధికంగా శిశు మరణాల రేటు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల ఎంపీడీవో శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాదారం ఎస్సై సౌజన్య, పేరం శ్రీనివాస్, కాపర్తి సుభాష్, సూరం దామోదర్ రెడ్డి, సింగరేణి అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, రమాదేవి అంగన్వాడీ టీచర్లు, కృష్ణ పెల్లి మీనా అనసూయ యాదలక్ష్మి ధనలక్ష్మి విజయలక్ష్మి తిరుమలేశ్వరి లక్ష్మి నాగమణి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, స్థానికప్రజలు పాల్గొన్నారు



# నేషనల్ హెరాల్డ్ కేసు రాజకీయ ప్రతీకారమే...

- **కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రతీకారానికి దిగుతోంది: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్17:** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట అశోక జంక్షన్లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీని,లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలోని బీజేపీ సర్కారు దర్యాప్తు సంస్థలను రాజకీయ ప్రతీకారాలకు వాడుకుంటోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని రాజకీయ



ప్రతీకారానికి దిగుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. సోనియా, రాహుల్, ఇతర అగ్రనేతలపై చార్జిషీట్ దాఖలు చేయడం అనేది ప్రభుత్వం తన అధికారాలను దుర్వినియోగం చేయడమే అని అన్నారు. ఈ చర్య ప్రజాస్వామ్యబద్ధమైన విపక్ష పార్టీపై దాడి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ చర్యలను చూస్తూ ఊరుకోబోదని స్పష్టం చేశారు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ,రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

నేషనల్ హెరాల్డ్ పత్రికకి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదన్నారు.మోడీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్ ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు బనాయిస్తున్నారని గాంధీ కుటుంబం ఏనాడు కేసులకు భయపడింది లేదన్నారు.రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని ఆయన దేశ ప్రజల గొంతుక అన్నారు.కుల గణనతో రాహుల్ గాంధీ మోడీకి రాజకీయ మరణ శాసనం రాశారని బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ,సోనియా గాంధీపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోడీ, అమిత్ షాకు అలవాటుగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపి కావ్యా,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,ఈవి శ్రీనివాస్ రావు,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి,మామిండ్ల రాజు, ఇనుగుల మానస రాంప్రసాద్,మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు,పులి రాజు,బంక సరళ,డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ,బొమ్మతి విక్రం,అంబేద్కర్ రాజు,గుంటి స్వప్న,రహీమున్నిస్సా బేగం,నాయిని లక్ష్మా రెడ్డి,బంక సంపత్ యాదవ్,పల్లె రాహుల్ రెడ్డి,అలువాల కార్తిక్, తోట పవన్, పల్లకొండ సతీష్,మహమ్మద్ ఖుర్షీద్,కొంటె సుకన్య,మాదిశెట్టి సతీష్,లహరి,గాండ్ల స్రవంతి, లహరి,బైరబోయిన రమేష్, నేహాల్,ఇప్ప శ్రీకాంత్,ఎస్. కుమార్ యాదవ్,ఓరుగంటి పూర్ణ శ్రీదర్ యాదవ్, హరిసింగ్,తడక సుమన్,మధు,సంగీత్ దొంగల కుమారస్వామి,సిరిల్ లారెన్స్,ఝాన్సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ సంస్థలు అభినందించిన నారాయణస్వామి




**తొలి అక్షరం/ రాష్ట్ర ప్రతినిధి పి సైదులు),ఏప్రిల్17:** పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణస్వామి చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ సంస్థ పోస్టర్ ఆవిష్కరణ పాండిచ్చేరిలో వారి గృహంలో ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ భద్ర గ్రేటర్ హైదరాబాద్ ప్రైవేట్ రికగ్నేషన్ హై స్కూల్స్ కరస్పాండెన్స్ అసోసియేషన్ చైర్మన్ తమ్మినేని సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ... భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సమస్య చేస్తున్న ఈ పోరాటాన్ని ప్రతి ఒక్కరు అభినందించాలి అని అన్నారు. ప్రతి ఒక్కరి ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులతో ప్రతిరోజు పాఠశాలలో జరుగుతున్న పర్యావరణ కార్యక్రమం నుంచి అడిగి తెలుసుకుని ఎంతో ఆనందం వ్యక్తపరిచారు. భవిష్యతులో తప్పకుండా పాండిచ్చేరిలో తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతకి ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతినిత్యం కూడా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ కార్యక్రమాలు అధికారికంగా ప్రతిరోజు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలియజేశారు. అనంతరం సంస్థ అధ్యక్షుడు సిహెచ్ భద్ర మాట్లాడుతూ...నారాయణస్వామి లాంటి ఒక విజన్ ఉన్న గొప్ప నాయకుడు మనదేశంలో ఉండడం మనందరికీ అదృష్టం అని అన్నారు. వారు ఎంతో గొప్ప మేధావి పరిపాలనలో ఎన్నో సంస్కరణ తీసుకొచ్చారు అని అన్నారు. పాండిచ్చేరిని దేశంలోని అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్ది సుస్థిరమైన అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శవంతమైన పాలు అందించిన నాయకుడు పాండిచ్చేరి ప్రాంతానికి ప్రజలు ముఖ్యమంత్రి గా ఎన్నుకుంటారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రపంచ పర్యావరణ సంస్థ చేయబోయే కార్యక్రమాలకు పార్టీ తరపున వారి కార్యకర్తలు తరపున సంపూర్ణమైన మద్దతు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# టిప్పింగ్ పేరుతో బక్షీష్... నెమ్మదిగా వ్యవస్థలో భాగమవుతున్నదా?

- **ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్17:** భారతదేశంలో ముఖ్యంగా ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న సేవల సరఫరాలో టిప్పింగ్ లేదా బక్షీష్ చెల్లింపులు ఒక సామాన్యపు అంశంగా మారిపోతున్నాయి. ఇది స్వచ్ఛందంగా ప్రారంభమైనప్పటికీ, ప్రస్తుతం ఒక "అనివార్య" వ్యయంగా మారిపోయింది. దీనివల్ల వినియోగదారులకు అనవసరంగా ఆర్థిక భారం పెరుగుతోంది. ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల బట్వాడా సందర్భంలో ఈ విషయం మరింత బహిరంగంగా కనిపిస్తుంది. డెలివరీ సిబ్బంది,మండుటెండలో లేదా వర్షాల్లో పనిచేస్తున్నామని, మానవతా దృక్పథంతో ఇచ్చే బక్షీష్‌ను స్వీకరిస్తున్నామని చెప్పుకుంటున్నారు. అయితే వినియోగదారులకు ఇది నెమ్మదిగా "అవసరం"గా భావించబడుతోంది. చమురు కంపెనీలు కొద్ది ఫిర్యాదుల ఆధారంగా డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. కానీ డీలర్లు కేవలం సరఫరా బాధ్యతను నిర్వహిస్తున్నప్పటికీ, పోలీసింగ్ చేసే బాధ్యత కూడా వారిపై మోపబడుతోంది. ఇది "ఆవులు కొట్టుకుంటే లేగదూడ కాలు విరిగినట్లు" అనే పరిస్థితిని ఏర్పరుస్తోంది. జాతీయ అధ్యక్షునిగా, నేను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ వ్యవస్థా విపరిణామాన్ని సమగ్రంగా విశ్లేషించి,సరైన పరిష్కార మార్గాలను అన్వేషించాలని. కేవలం డీలర్లను నిందించటం కాదు, సమస్యకు మూలం ఎక్కడుందో గుర్తించి సామూహికంగా పరిష్కరించాలి. అలాగే, డెలివరీ సిబ్బందికి ఒక విజ్ఞప్తి ఎట్టి పరిస్థితులలోనూ వినియోగదారులపై టిప్పింగ్ డిమాండ్ చేయకండి. మీ సేవలో మానవతా దృక్పథం కొనసాగాలని కోరుకుంటున్నాము.

# నేషనల్ హెరాల్డ్ కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం సమంజసంకాదు

- **రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐ డిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి( పి. సైదులు),ఏప్రిల్17:** నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల పై బీజేపీ ప్రభుత్వం కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం సమంజసంకాదనీ రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐ డిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి మండిపడ్డారు. దీనికి నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు,రాష్ట్ర టియూఎఫ్ఐ డిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.



# సేవలు గుర్తు చేయడంతో కంటతడి పెట్టిన ఎమ్మెల్యే నాగరాజు

- **నా భర్త ప్రాణాలు కాపాడిన మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కృతజ్ఞత తెలియజేసిన రేణిగుంట్ల రమ**

**తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 17:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్థానికంగా మహిళ రేణిగుంట్ల రమ అయ్యా మీరు ముఖ్యమంత్రి సహాయ నిధి ఇచ్చిన రూ.5 లక్షల రూపాయల వల్ల నా భర్త రమేష్ బ్రతికాడు అయ్యా.. మీ సేవలు, మీ మానవత్వం మర్చిపోలేమయ్య అని కంటతడి పెట్టుకుంటూ చెప్పడంతో ఆ మాట విన్న ఎమ్మెల్యే నాగరాజు సైతం కన్నీరు మున్నీరు అయ్యారు. నా భర్త కు ఎల్ఓసి రూ. 5లక్షల తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. అనారోగ్యాలకు గురైన వారు ప్రైవేటు ఆసుపత్రులుగా కాకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆస్పత్రికి ఎల్ఓసి మంజూరు చేయిస్తాననీ పేదల అందరూ డబ్బులు వృధా చేసుకోకుండా ప్రైవేటు ఆసుపత్రుల దోపిడీకి గురికాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నీ సద్వినియోగం పరుచుకోవాలన్నారు.



# పలు ఐకెపి సెంటర్లను ఓపెన్ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్




**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 17:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచెర్ల, బురహన్పురం గ్రామాల్లో PACS చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో..వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అనంతరం రైతులను ఉద్దేశించి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్. రామచంద్రనాయక్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం రైతుల మేలుకోరి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయలు బోనస్ అదనంగా చెల్లిస్తుందని తెలిపారు ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగింది . అదేవిధంగా ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులో ద్వారా సన్నబియ్యం అందజేస్తున్నాం మహిళా మణులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడమైనది,ప్రతి ఇంటికి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాము మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నాము ఈ పథకాల అమలుతో ఏడాదికి సగటున ప్రతి కుటుంబం 20వేల లబ్ధి పొందుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలలు 2500 తో పాటు,వృద్ధులకు నాలుగు వేల రూపాయల పెన్షన్ పథకం కూడా అమలు చేయడానికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

# పదవీరమణ పొందిన ఉద్యోగికి కన్నీటి వీడ్కోలు పలికిన తోటి ఉద్యోగులు

**● పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్**



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 17:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తాళ్ళ ఊకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు ఆంగోతు మంగీలాల్ అభినందన ఆత్మీయ వీడ్కోలు సభ ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యన్ నరేంద్రకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ మాట్లాడుతూ మంగీలాల్ మంచి సమయపాలన పాటించి నిబద్ధతతో,క్రమ శిక్షణతో పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగిందని అన్నారు.ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు.వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన మంగీలాల్ ను పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ పక్షాన ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్,మాజీ మండల శాఖ అధ్యక్షులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గండి కరుణాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పి.యాదగిరి, సాంబశివరావు,వీరన్న,సుజాత,సిఆర్పి హుస్సేన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిబంధనలు పాటించని స్కూటర్ స్టాండ్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు

**తొలి అక్షరం/నర్సంపేట , ఏప్రిల్ 17:** నర్సంపేట పట్టణ కేంద్రం బస్టాండ్ ఆవరణలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ గణపతి స్కూటర్ స్టాండ్ పై తగిన చర్యలు తీసుకోవాలని దళిత ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు డిపో మేనేజర్ వినతి పత్రం అందించడం జరిగింది అనంతరం మీడియాతో డి బి పి ఎస్. వ్యవస్థాపకులు అందే రవి మాదిగ,ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసి శోభన్ మాదిగ,ఎస్ డి వి ఓ ఎన్జీవో సి ఓఈదునూరి రమేష్ మాట్లాడుతూ...నర్సంపేట బస్టాండు ఆవరణలో ఉండబడిన శ్రీ లక్ష్మీ గణపతి స్కూటర్ స్టాండ్ కాంట్రాక్టు నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించకుండా వారి యొక్క స్టాండ్ నడుపుచున్నారు సదర్ స్కూటర్ స్టాండ్ కు పొందినటువంటి అనుమతిలో ఒకవైపు మాత్రమే దారి కలదు కానీ ఆయా నిర్వహకులు పొందినటువంటి ఒకవైపు దారి కాకుండా మరో మూడు దారులను ఏర్పరచుకొని ఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు ఈ విధంగా అనుమతులను భే ఖాతరు చేయడం వలన ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యానికి గురికావలసిన పరిస్థితి ఏర్పడుతుంది అంతేకాకుండా బస్సులు బయటకు వెళ్లే దారిని నిబంధనలకు విరుద్ధంగా స్కూటర్ స్టాండ్ కు వెళ్లే దారిగా ప్రధానంగా నిర్వాహకుడు ఉపయోగించడం వలన పలుమార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ఆ యొక్క కాంట్రాక్టు వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నందున తక్షణమే విరుద్ధంగా ఉన్నదారులను మూసివేసి ప్రమాదాలు జరగకుండా ప్రయాణికుల భద్రతపై పూర్తిస్థాయిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని లేని యెడల ధర్నాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోతడుగుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి రాష్ట్ర నేత,ఆరేపల్లి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కోట డేవిడ్ మార్గ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, కట్ల రాజశేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు,ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బుట్ట నరేష్ , నేలమారి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ డివిజన్ నాయకులు.




# భూభారతి చట్టాన్ని నూతనంగా ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే

**● పలు విషయాలపై అధికారులపై మండిపడిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/మరిపెడ, ఏప్రిల్ 17:** ప్రభుత్వం నూతనంగా రూపొందించిన భూ భారతి చట్టం దేశానికే ఆదర్శమని ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. గురువారం మండలంలోని గిరిపురం క్రాస్ రోడ్ లో ఉన్న రైతు వేదికలో భూభారతి చట్టాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2018లో ధరణి చట్టంలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. దీంతో రైతంగం తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరణి చట్టాన్ని తీసివేసి అదే స్థానంలో చట్టాన్ని రూపొందించామన్నారు. భూభారతి చట్టంలో ఆర్ ఓ ఆర్ ఉంటుందన్నారు. దీంతో రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. **అధికారులపై పడిన ఎమ్మెల్యే ,,,** మరిపెడ, చిన్న గూడూరు మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు వారి పనులు వారే చేసుకుంటున్నారని, కేవలం ప్రతిరోజు ఆయా కార్యాలయాలకు ఉదయం 10 గంటలకు వచ్చి సాయంత్రం ఐదు గంటలకే ఇంటికి వెళ్తున్నారన్నారు. కేవలం పంచాయతీ కార్యదర్శులు తను ఎన్నోసార్లు ఫోన్లు చేసిన ఫలితం లేదని మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించుకుంటే ఆ ఉద్యోగానికి ప్రతిఫలంగా చేసేది శూన్యమన్నారు. జిల్లా కలెక్టర్ అద్వేత్ కుమార్ సింగ్ చాలా నిజాయితీపరుడని కొనియాడారు. కానీ ఆర్డీవో, తహసిల్దార్ కేవలం వారి వారి పనులుకే ఉద్యోగాలు చేస్తున్నారని, ఆ విధంగా చేసినట్లయితే ఇంటికి పోవడం ఖాయం అన్నారు. తను ఇసుక కూపన్లు ఇవ్వాలని ఆర్డీవోకు, తాసిల్దార్ కి ఎన్నిసార్లు ఫోన్లు చేశానో వారిని అడ గండని ప్రజలకు వివరించారు. కేవలం స్వ లాభాలకే పనులు చేస్తున్నారని విరుసుకుబడ్డారు. ఇక ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు వారు డబ్బులు వడ్డీలకు ఇచ్చుకోవడానికే సరిపోతుందన్నారు. పంచాయతీ కార్యదర్శులు వారి వారి గ్రామాల్లో వీధిలైట్లు, మురికి కాలువలు, మంచినీటి సరఫరా గురించి పట్టింపు ధోరణి వహించడం లేదన్నా రు. ఇప్పటికైనా అధికారుల పనితీరు మార్చుకో కున్నట్లయితే వారి ఇంటికి పోవడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆర్డీవో గణేష్, తాసిల్దార్ సైదులు, డిసిసిబి డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవికుమార్ నాయక్, నరసింహారెడ్డి, ఏవో వీరా సింగ్, మండల నాయకులు తేజావత్ నెహ్రూ నాయక్, వాంకుడోత్ రవి, రైతులు పాల్గొన్నారు.

# అరుణ్ తేజ్, ధ్రువణ్ తేజ్‌లను ఆశీర్వదించిన తొలి అక్షరం రిపోర్టర్

**● చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్**



**తొలి అక్షరం/నెక్కొండఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా ముకుంద మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలలో ఇండ్ల ఉమా- యాకాంబరం ల కుమారులు చిరంజీవి అరుణ్ తేజ్, ధ్రువన్ తేజ్ ల (దోతి కట్టించుట ) కార్యక్రమాన్ని బంధుమిత్రుల, శ్రేయోభిలాషుల ఆశీర్వచనాలతో ఆనంద ఉత్సాహాలతో కుమారుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.చిరంజీవు లను ఆశీర్వదించడానికి హాజరైనటువంటి చిన్న కొర్పోల్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్, నెక్కొండ మండల తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్,ఆత్మకూరు శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్, పడాల రాజకుమార్, పానుగంటి రవి చారి,చిన్న కొర్పోల్ కారోబార్ పిట్టల రాజ్ కుమార్, చింతల వేణుగోపాల్ గౌడ్, నవీన్, కొయ్యడ రాజు, కత్తి స్వామి గౌడ్, పున్నం శ్రీనివాస్, కొయ్యడ ఐలయ్య గౌడ్, కొయ్యడ అనిల్ కుమార్, గంగపురి సుధాకర్, పిట్టల శ్రవణ్ కుమార్, ఇండ్ల శ్రీనివాస్, అన్నబోయిన రమేష్, ఇండ్ల సతీష్, ప్రవీణ్, తొగరు రాజు, రుకెందర్, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న మరిపెడ ఎస్సై బోలగానీ సతీష్ గౌడ్

**● బహుకరించిన మహబూబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకన్**

**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 17:** మరిపెడ మండలంలోని పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నటువంటి బోలగాని సతీష్ గౌడ్ కి మహబూబాద్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును వారి చేతుల మీదుగా అందజేశారు ఇలాగే ప్రజా సమస్యల విషయంలో మరింత ముందుకు వెళ్లాలి అని కోరారు మండలంలో అక్రమంగా జరుగుతున్నటువంటి వ్యాపారాలు డ్రగ్స్ గుడుంబా గంజాయి లాంటి వాటిని ఉపేక్షించకుండా వాటిపై ఉక్కు పాదం మోపుతూ ప్రజలకు హాని కలిగించే అలాంటి మత్తు పానీయాల కు చరమగీతం పాడుతూ చాలా మంచి సర్వీస్ ఇస్తున్నందుకు శభాష్ అంటూ భుజం తట్టారు ఇలాగే రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వ ఒత్తిడిలకు తలగకుండా ప్రజల పక్షాన నిలబడి పనిచేసి మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా అన్నారు






# రోడ్లపై ధాన్యం ఆరబోయద్దు

**తొలి అక్షరం/పాపన్నపేట ఏప్రిల్ 17:** మండలంలో రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన మిన్ పూర్, యూసుఫ్ పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్ఫాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు. ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు. రైతులు సహకరించాలని సూచించారు. పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# తెలంగాణ ఉద్యమకారురాల కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 17:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రం లో ఇటీవలా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైన మహమ్మద్ అమీనాభి , కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది.తెలంగాణ ఉద్యమ సమయంలో అమీనా అక్క , పాత్ర ఎంతో అవసరమైంది అని గుర్తు చేసుకుంటూ,వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని,వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చిన పెద్ది స్వప్నసుదర్శన్ రెడ్డి,వారితో పాటు నెక్కొండ మండల భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యభిచారం గృహంపై పోలీసులు, టాస్క్ ఫోర్స్ దాడి



**తొలి అక్షరం/నర్సంపేట ఏప్రిల్ 17:** నర్సంపేట పట్టణ కేంద్రంలోని విశ్వసనీయ వర్గ సమాచారం మేరకు మాదన్నపేట రోడ్డులో టాస్క్ ఫోర్స్, పోలీస్ ఆధ్వర్యంలో వ్యభిచార గృహం పై దాడి చేసి ముగ్గురు సెక్స్ వర్కర్లను ముగ్గురు విట్టలను 1000 కండోమ్ ప్యాకెట్స్ హెచ్ఐవి కిట్స్ ఐదు సెల్ ఫోన్లు 2000 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు. అయితే ఈ యొక్క వ్యభిచార గృహాన్ని భద్రాచలం కొత్తగూడెం కి సంబంధించిన ఒక మహిళ నిర్వహిస్తుందని ప్రాథమిక సమాచారం వీరిని నర్సంపేట పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ దాడుల్లో టాస్కోర్స్ పోలీసులు ఎస్సై అరుణ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైస్తవులంతా శాంతి ర్యాలీ

**తొలి అక్షరం/కేసముద్రం:** మండల కేంద్రంలో కేఎంపిఏఫ్, కేఎంసివైఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్త గుడ్ ఫ్రైడే పండుగను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవ సంఘాలు కలిసి శాంతి ర్యాలీ ని ఏర్పాటు చేయగా.ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించి యేసే నిజమైన రక్షకుడు ఆయన మానవుల రక్షణ కొరకు నరావతారం ఎత్తి మనకోసం తన ప్రాణాన్ని పెట్టాడని కొనియాడారు.మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్ మాట్లాడుతూ సర్వ మానవాళికి యేసే నిజమైన రక్షకుడని కొనియాడుతూ, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిచాలనే మాటను గుర్తు చేస్తూ అలా జీవించాలి సూచించారు. కె ఎం సి వై ఎఫ్ అధ్యక్షులు వెంకట్ కన్న మాట్లాడుతూ కేసముద్రం ప్రజల కోసం ప్రార్థనలు చేసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

## అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల్ నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా




తొలి అక్షరం/జోగులంబ గద్వాల్: 21-04-2025 నాడు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి అప్రెంటిషిప్ మేళా కు హైద్రాబాద్ నుండి వివిధ కంపెనీలు పాల్గొనడం జరుగుతుంది. ఐ. టి. ఐ పాసైన అభ్యర్థులు బాలుర మరియు బాలికలు వినియోగించుకోవలసినది గా ప్రభుత్వ ఐ. టి. ఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని తేదీ 21-04-2025 నాడు ఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల్ నందు హాజరు కాగలరని ప్రిన్సిపల్ శ్రీ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎంపీడీఓకు వినతి పత్రం



తొలి అక్షరం/ధర్మారం: ఏప్రిల్ 17: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

## క్షతగాత్రులను పరామర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే



తొలి అక్షరం/పెద్దపల్లి :ఏప్రిల్ 17: అప్పన్నపేట వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడ్డ 29 మంది క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మనోధైర్యాన్ని అందించి ప్రమాద సంఘటన వివరాలను పోలీస్ వారిని ఆర్ టి సి వారిని అడిగి తెలుసుకొని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించిన విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సుపరిడిండెంట్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం,పెద్దపల్లి ఎ.సి.పి గజ్జి కృష్ణా, సి.ఐ ప్రవీణ్, ఎస్సీలు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు జన్మదిన వేడుక

తొలి అక్షరం/మంథని:ఏప్రిల్ 17: మంథని ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా సీనియర్ జర్నలిస్టుగా సేవలందిస్తున్న పిఎస్ అశోకన్ జన్మదిన వేడుకలు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులందరు కలిసి గురువారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరు శ్రీనివాస్,కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ అశోకన్ గత మూడు దశాబ్దాలుగా ప్రతిష్టమైన విద్యా వ్యవసను మంథనిలో ఏర్పాటు చేసి ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎందరో విద్యార్థిని,విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారన్నారు.అలాగే పాత్రికేయ రంగంలో ప్రజలకు విషయాత్మకమైన కథనాలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా సభ్యులు అశోకన్ కు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల డివిజన్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు చేరాల రవీందర్,మంథని లక్ష్మణ్,నాంపల్లి శ్రీనివాస్,తాటి వాసు గౌడ్,ఏగోలపు సంతోష్ గౌడ్,మాదేశి శ్రావణ్ కుమార్,ఆర్ల సదానందం,ఆకుల వేణు పటేల్,మహావాది సతీష్ కుమార్,రామడుగు సాయి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.




# ప్రభుత్వం తప్పు చేస్తే ప్రశ్నించండి కేసులకు భయపడొద్దు

**● మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ● అనతి కాలంలోనే ప్రజలు వ్యతిరేకిస్తున్న పార్టీ కాంగ్రెస్ ● మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**





తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 17: మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ నందు విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ మరియు మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలివచ్చారు సభను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్లో జరిగే సభకు డోర్నకల్ నియోజకవర్గం నుంచి ప్రజలందరూ గులాబీ దండు లాగా వేలాదిగా కదిలి కదం తొక్కాలి అని పిలుపునిచ్చారు ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెస్ పార్టీ వాళ్ళ గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి అన్నారు ఎక్కడ చూసినా రైతులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనపడుతుంది అన్నారు ఒకపక్క రైతన్నలు ధాన్యం కోసి రోడ్డుమీద ఆరబెడితే వర్షం వచ్చి వడ్లు మొత్తం తడిచి రైతులు గోసపడుతున్న కూడా ప్రభుత్వం తాబేలు నడక నడుస్తుంది కొనుగోలు విషయంలో లేటు చేస్తుంది అంటూ మండిపడ్డారు ఇదొక్కటే కాదు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా హామీలన్నీ తుంగలో తొక్కారు అన్నారు మహిళకి 2500 ఇస్తాం అన్నారు అది ఇంతవరకు జాడే లేదు అలాగే తూలం బంగారం అన్నారు కనీసం ఊసే లేదు మహిళలకు స్కూటీ అన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే కొండకి నిచ్చెన వేసేలా హామీలు ఇచ్చి బొక్క బోర్లా కాంగ్రెస్ ప్రభుత్వం పడింది అంటూ ఎద్దేవా చేశారు ఇంత తక్కువ కాలంలో ప్రజలలో ఇంత వ్యతిరేకత ఏ పార్టీలో కూడా చూడలేదు నా రాజకీయ జీవితంలో మొదటిసారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తున్న కొంచెం కష్టపడితే చాలు అధికారం మన చేతికి సులువుగా వస్తుంది అంటూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రతి కార్యకర్త చురుకుగా పని చేయాలి వారు చేస్తున్న అన్యాయాలపై అక్రమాలపై ప్రశ్నించాలి కేసులకు ఎవరు భయపడొద్దు ఎవరికీ ఎక్కువ కేసులు అయితే వారే నాయకులు అంటూ భుజం తట్టి ధైర్యం చెప్పారు 100% రాబోయేది మన ప్రభుత్వమే అధైర్య పడొద్దు అంటూ భరోసాని ఇచ్చారు అత్యుత్సాహంతో మా కార్యకర్తలని ఎవరైనా అధికారులు ఇబ్బంది పెడితే మేము అధికారంలోకి వచ్చాక తగిన మూల్యం చెల్లించుకుంటారు అంటూ వార్నింగ్ ఇచ్చారు మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి మాజీ జడ్పీటీసి శారద రవీందర్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అచ్యుత రావు కుడితి మహేందర్ రెడ్డి మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బంటు ఉపేందర్ తాళ్ల పెల్లి శీను కాలు షేక్ లతీఫ్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగయ్య మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మండల నాయకులు గ్రామస్థాయి సర్పంచ్లు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

**● రెవెన్యూ అధికారులు భూభారతి చట్టం ద్వారా నిరుపేద రైతులకు సమస్యలు పరిష్కరించాలి ● భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలి ● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్**




తొలి అక్షరం/కురవి, ఏప్రిల్ 17:రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్న ట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు.రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు.ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు.పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారుభూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు.సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా,సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు.గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహామూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన

# వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





తొలి అక్షరం/హనుమకొండ, ఏప్రిల్ 17: వరంగల్ ఎనమాముల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ..మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ‘కోర్ట్’ మరో రికార్డ్ !




నటుడు నాని సమర్పణలో, ‘వాల్ పోస్టర్’ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ‘కోర్ట్’ చిత్రానికి రామ్ జగదీష్ తొలిసారిగా దర్శకత్వం వహించారు. సుమారు 10 కోట్ల పరిమిత బడ్జెట్‌తో, పెద్ద స్టార్ క్యాస్టింగ్ లేకుండా తెరకెక్కినప్పటికీ, ‘కోర్ట్’ సినిమా తన బలమైన కథనం, వాస్తవిక చిత్రీకరణతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా న్యాయ వ్యవస్థను చూపించిన తీరు, నటీనటుల ప్రతిభ సినిమా విజయానికి కీలకమయ్యాయి.
ప్రారంభం నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోయిన ఈ చిత్రం, తొలి రోజే 8 కోట్లు వసూలు చేసి సత్తా చాటింది. మొదటి వారాంతం ముగిసేసరికి 23 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద పట్టు నిలుపుకుంది. ఇక రెండో వారం ముగిసే సమయానికి, ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వసూళ్లు 50 కోట్ల మార్కును దాటడం విశేషం. తెలుగులో ఒక కోర్ట్ రూమ్ డ్రామా ఈ స్థాయి వసూళ్లు సాధించడం అరుదని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.
అలాంటి ఈ సినిమా ఈ నెల 11వ తేదీ నుంచి ‘నెట్ ఫ్లిక్స్’ లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్ల నుంచి మాత్రమే కాదు, ఓటీటీ వైపు నుంచి కూడా ఈ సినిమాకి అనూహ్యమైన రెస్పాన్స్ లభిస్తోంది. నాన్ ఇంగ్లిష్ చిత్రాల విభాగంలో .. గ్లోబల్ గా 5వ స్థానంలో ఈ సినిమా ట్రెండ్ అవుతోంది. ఈ సినిమాకి ఈ స్థాయి రెస్పాన్స్ వస్తుండటం విశేషమంటూ మేకర్స్ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా నటి అభినయ వివాహం




బహుభాషా నటి అభినయ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఆమె తన చిరకాల ప్రియుడు, హైదరాబాద్‌కు చెందిన వేగేశ్న కార్తీక్(సన్నీ వర్మ)తో ఏడడుగులు వేశారు. జూబ్లీహిల్స్‌లోని జెఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.అభినయ, కార్తీక్ చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. ఆ స్నేహం ప్రేమగా మారింది. గత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న వీరు పెద్దల అంగీకారంతో పెళ్లి బంధంలోకి అడుగు పెట్టారు. అభినయ 2008లో రవితేజ హీరోగా, పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ‘నేనింతే’ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించిన ‘ముక్తి అమ్మన్’ అనే సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.అభినయ గతంలో తమిళ స్టార్ హీరో విశాల్‌తో కలిసి ‘మార్క్ ఆంటోనీ’ అనే సినిమాలో నటించారు. ఆ క్రమంలో ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆ పుకార్లపై విశాల్‌తో పాటు అభినయ కూడా స్పందించారు. అప్పుడే తన లాంగ్ టర్మ్ రిలేషన్, ప్రియుడి గురించి మీడియాకు అభినయ వివరించడంతో పాటు కార్తీక్ ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసి పుకార్లకు చెక్ పెట్టారు. ఈ క్రమంలో మార్చి 9న అభినయ, కార్తీక్ నిశ్చితార్థం జరిగింది. నిన్న వివాహ బంధంతో ఇద్దరూ ఒకటయ్యారు. ఈ నెల 20న రిసెప్షన్ నిర్వహించనున్నారు.




# అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!

%బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.
సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది.తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.
దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.




# అంతర్జాతీయంగా మరో ఘనత సాధించిన ‘బాహుబలి-1’

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, దర్శకదిగ్గజం రాజమౌళి కాంబినేషన్లో వచ్చిన ‘బాహుబలి’ చిత్రాలు భారతీయ సినీ పరిశ్రమ ఘనతను తార స్థాయికి తీసుకెళ్లాయి. ముఖ్యంగా టాలీవుడ్ సత్తాను ఈ సినిమాలు విశ్వవ్యాప్తం చేశాయి. తాజాగా ‘బాహుబలి-1’ సినిమా అంతర్జాతీయంగా మరో ఘనతను సాధించింది. ‘బాహుబలి-1’ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసి ప్రభంజనం సృష్టించింది. తాజాగా నెట్ ఫ్లిక్స్ వేదికగా ఇప్పుడు స్పానిష్ భాషలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. స్పానిష్ భాషలో ఇంగ్లిష్ సబ్ టైటిల్స్ తో ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమాను అంతర్జాతీయ మాధ్యమాల్లో మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలని నెట్ ఫ్లిక్స్ భావిస్తోంది.ఈ చిత్రంలో అనుష్క, తమన్నా, రానా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్, కిచ్చా సుదీప్ తదితరులు ప్రధాన ప్రాత్రలు పోషించారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందించారు. ఆర్కా మీడియా వర్క్ ఈ చిత్రాన్ని నిర్మించింది. 2015 జులై 10 ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రూ. 180 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం... అఖండ విజయాన్ని సాధించి రూ. 650 కోట్లకు పైగా వసూలు చేసింది.



# పూరి సినిమాలో రాధికా ఆప్టే

విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సౌత్ లో కూడా ఆమె కొన్ని సినిమాలు చేసింది. ఆ తర్వాత అదే సౌత్ నటుడిపై ఆమె కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు కూడా చేసింది. అలా సౌత్ సినిమాలకు ఆమె దూరమైంది. తమిళ్‌లో ఆమె ధోని, కబాలి లాంటి సినిమాల్లో నటించింది. ఇక తెలుగులో లయన్, లెజెండ్ సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమైంది. ఈమధ్య బిడ్డకు జన్మనిచ్చిన రాధికా ఆప్టే, మళ్లీ సినిమాల్లోకి రావాలనుకుంటోంది. తన సినిమాలో ఓ పాత్ర కోసం రాధిక ఆప్టేను సంప్రదించాడట దర్శకుడు పూరి జగన్నాథ్. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా రాబోతోంది. ఇప్పటికే సీనియర్ నటి టబును ఓ కీలక పాత్ర కోసం తీసుకున్నారు. ఇప్పుడు సేతుపతికి జోడీగా రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జూన్ లో సెట్స్ పైకి వస్తుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. పూరి, విజయ్ సేతుపతి, రాధికా ఆప్టే కాంబినేషన్ అంటే చూడ్డానికి ఆసక్తికరంగా ఉంటుంది.




# థియేటర్స్‌లో ఎంజాయ్ చేసే చిత్రం’చౌర్య పాఠం’

బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథరావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్-, కామెడీ డ్రామా ’చౌర్య పాఠం’తో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ టాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ -2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. చౌర్య పాఠం సినిమా ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. బుధవారం మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత త్రినాథ్ రావు నక్కిన మాట్లాడుతూ “అంతా కొత్తవారితో సినిమా చేయడం అనేది ఒక సాహసమే.అలాంటి సాహసం ఈ సినిమాతో చేశాను. ఈ సినిమా చేస్తున్నప్పుడు నిర్మాత అసలు కష్టాలు అర్థం అయ్యాయి. మౌత్ పబ్లిసిటీ పై నమ్మకంతో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. చౌర్య పాఠం అంటే దొంగతనం చేయడానికి ట్రిక్కులు కాదు.ఒక అవసరం కోసం ఒక దొంగతనం చేయాల్సి వస్తుంది. అది చేస్తున్న సమయంలో ఒక పాఠం నేర్చుకుంటాడు. ఒక టన్నల్ తవ్వి దాని గుండా వెళ్లే క్రమంలో జరిగే కథ ఇది”అని అన్నారు. హీరో ఇంద్రా రామ్ మాట్లాడుతూ “ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. కంటెంట్ చాలా బాగుంది”అని తెలిపారు. డైరెక్టర్ నిఖిల్ మాట్లాడుతూ “ఈ సినిమా కోసం ఇంద్ర చాలా కష్టపడ్డాడు. థియేటర్స్‌లో సినిమాను కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు”అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, రోల్ రీడా, క్రిష్ పాల్గొన్నారు.

# ‘సారంగపాణి జాతకం’ట్రైలర్ టాక్ : ఇదేమి హస్త ప్రయోగం కాదు..

ఈ వేసవి కాలంలో కుటుంబం మొత్తం కలిసి చూడదగ్గ సరికొత్త కామెడీ ఎంటర్టైనర్‌ను వెతుకుతున్న ప్రేక్షకులకోసం ‘సారంగపాణి జాతకం’ అనే కామెడీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రియదర్శి హీరోగా, మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్ రీసెంట్ గా విడుదలయ్యింది. ఇక ఈ సినిమా పలు ఫన్నీ సీన్స్ తో ఫుల్ లెంగ్త్ ఫన్నీ ఎంటర్టైనర్ అని ఒక క్లారిటీ ఇచ్చేసింది. ట్రైలర్ లో ముఖ్యంగా ప్రియదర్శి, వెన్నెల కిశోర్ మధ్య జరిగే సంభాషణలు కథకు బలంగా నిలుస్తున్నాయి. జాతకం, చేతిరేఖల విశ్లేషణ నుండి హత్యలపై కామెడీ సీన్స్ వరకు ఈ రెండు పాత్రధారులు తమ స్టైల్‌లో వినోదాన్ని అందిస్తున్నారు. రోపా కొడువయూర్ హీరోయిన్‌గా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించారు. కామెడీ టైమింగ్‌లో ఎప్పుడూ మెప్పించే వైవా హర్ష కూడా తన కామెడీ పంచ్‌లతో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు.




రెండోసారి బ్లాక్‌బస్టర్ ప్రియదర్శి పాత్ర ఓ చేతిరేఖలు నమ్మే వ్యక్తిగా కనిపించనుంది. అతడి నమ్మకాలు, ఆస్ట్రాలజీపై విశ్వాసాలు కథను భిన్న కోణంలో తీసుకెళ్తాయి. కామెడీ నేపథ్యంలో మర్డర్ మిస్టరీని కూడా మిక్స్ చేసి రూపొందించిన రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా ఉన్నట్లు తెలుస్తోంది. హీరో జాతకం నుంచి జీవితాన్నే మార్చుకోవాలని చూసే కోసం రకరకాల పరిస్థితులకు దారి తీస్తున్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ చివర్లో హర్ష చెప్పే డైలాగ్ “ఇలాంటి వాళ్లను పెంచి పెద్దచేశావా?” అన్న తీరు ప్రేక్షకులను నవ్వించకుండా ఉండదు. అలాగే అన్ని నువ్వే చేసుకోవడానికి ఇదేమి హస్త ప్రయోగం కాదు.. హత్య ప్రయత్నం అంటూ వెన్నల కిషోర్ చెప్పిన విధానం కూడా మరింత హైలెట్ అయ్యింది. ఈ డైలాగ్‌తో ట్రైలర్ ముగియడం సినిమాపై క్యూరియాసిటీ పెంచేలా ఉంది. ఇది ఓ క్లాస్, మాస్ అందరికీ నచ్చే కామెడీ అని చెప్పవచ్చు.